# రసబంధనం

**ఈవారం శృంగార కథ**

**పి.రవివర్మ**

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పెళ్ళి వారింటిలా కళకళ లాడుతోంది. అప్పటి వరకూ ప్రేయసి కోసం ఎదురుచూసే ప్రియుడిలా వున్న ప్రయాణీకులు, రైలు ప్లాట్‌ఫాం మీదకు రాగానే రైలులోని సీట్ల కౌగిలింతల్లోకి వేరిపోయారు.

ఇవేమి పట్టనట్టు నిల్చున్నాడో వ్యక్తి. పేరు శశాంక. నిర్లక్ష్యానికి గుర్తుగా గడ్డం, కాస్త సన్నగా వున్న అతను, ప్లాట్‌ఫాం పైనున్న అమ్మాయిల్ని తదేకంగా చూస్తున్నాడు. మంచి హైట్‌తో, చూడీదార్‌లో వయ్యారంగా నడుమకుంటూ వస్తోంది అమ్మాయి.

చూడీదారు క్రింద వున్న స్లిట్‌లోంచి కనిపిస్తున్న ఆమె పాదాల సౌందర్యం అతన్ని ఊహల్లో పడేసాయి! లంగా ఓణిలలో లేని ప్లస్ పాయింట్ అదే. అదోరకమైన సెక్సీతనం పాదాల్లో కనిపిస్తుంది అని అనుకున్నాడు. శశాంకకు రిజర్వేషన్ దొరకలేదు. 'రాక్' సీటు అలాటయింది. బెర్తు దొరుకుతుందో? లేదో? అన్న సందిగ్ధంలో వున్నాడు. శశాంక చూపులు నడుమకుంటూ వస్తున్న ఆమె మీద పడ్డాయి. మెరూన్ కలర్ మెటల్ జరీ చీరలో మెరుపుతీగలా వుందామె!

బ్రహ్మదేవుడు మాంఛి మూడ్‌లో వుండగా సృష్టించి వుంటాడు. మంచి ఎత్తు... పసిమి ఛాయ వర్ణం...

చక్కని అంగసౌష్టవం...

నాభి క్రింద కట్టిన చీర... ఆమె నడుస్తుంటే చీర మాటున ఆమె నడుము భాగం మీదకు పోయాయి శశాంక చూపులు. ఆ చీరకట్టు విప్పేయాలన్నంత రెచ్చగొట్టే కసిపెంచే కట్టు అది! పోనీటెయిల్ మరీ అందంగా వుంది. కాళ్ళకు వేసుకున్న బ్లాక్ హైహీల్స్ ఆమె పాదాలకు వింత అందాన్నే కాక, హంస నడకను కూడా ప్రసాదించాయి.

ఆమె అందం మీద పి.హెచ్.డి. చేయొచ్చు అని అనుకున్నాడు.

ఆమెతో పాటు, ఆరడగుల ఆజాను బాహుడు... అందగాడు. వాళ్ళిద్దరూ 'హెచ్' బోగీలోకి ఎక్కారు.

అతను బహుశా భర్త అయివుంటాడు.

శశాంక మనసులో విచిత్రమైన భావాలు... అతనిదీ హెచ్ కోచే.

బోగీలోకి ఎక్కిన శశాంక మరింత ఆశ్చర్యపోయాడు. ఆమెకీ, శశాంకకూ కలిపి పదిహేనో నెంబర్ సీటు అలాటయింది.

అంటే టి.టి.ఇ. బెర్తు ఇస్తే తప్పించి, వాళ్ళిద్దరూ ఎదురెదురుగా ప్రయాణించాలి.

అసాధారణ సౌందర్యవతి ఎదురుగా కూర్చోవడం శశాంకకు కోటి రూపాయల లాటరీ వచ్చినట్టయ్యింది!

గౌతమీ ఎక్స్‌ప్రెస్ బయలుదేరుటకు సిద్ధంగా వుంది అన్న ప్రకటనతో ఆమె భర్త క్రిందకు దిగిపోయాడు.

మర్నాడు తెలంగాణాలో నక్సలైట్లు బంద్ వున్నందున రైలు నల్గొండ మీదుగా వెళుతుందని అనౌన్స్ చేశారు. రైలు మెల్లిగా బయల్దేరి... క్రమంగా వేగం పుంజుకొంది. శశాంక పక్క సీట్ల వారు అప్పుడే నిద్రపోవడానికి సిద్ధపడుతున్నారు.

> శశాంక చూపులు నడుచుకుంటూ వస్తున్న ఆమె మీద పడ్డాయి... మెరూన్‌కలర్ మెటల్‌జరీ చీరలో మెరుపుతీగలా వుందామె... బ్రహ్మదేవుడు మాంఛి మూడ్‌లో వుండగా సృష్టించి వుంటాడు.

అటూ ఇటూ తిరిగే వారు, ఆమె వంక కాంక్షగా చూడడం గమనిస్తూనే వున్నాడు.

రైలు తనకేమీ పట్టనట్టు తన మానాన తను పోతోంది.

"హలో... మీరు ఎక్కడి వరకు వెళుతున్నారు" అంటూ సంభాషణ ప్రారంభించాడు శశాంక.

"కాకినాడ వరకండీ, బెర్త్ వస్తుందో రాదో?" ఆమె కంఠం హస్కీగా వుంది. అలాంటి వాయిస్ అంటే శశాంకకు ఇష్టం.

"రూటు మారింది కదండి, వరంగల్, ఖమ్మం కోటా ఇస్తారంట. బహుశ మనకి బెర్త్‌లు దొరకవచ్చు" అని ఆమెనే చూస్తూ అన్నాడు.

ఆమె నవ్వింది... ఆ నవ్వులో అరవిచ్చిన మల్లెలాంటి పలువరస అందం శశాంకకి అనస్థీషియా లేకుండానే మత్తెక్కించింది.

జాకెట్‌లోంచి కన్పిస్తున్న తెల్లటి బ్రా స్ట్రిప్ అతన్ని రెచ్చగొడుతోంది.

బెర్త్ దొరక్కపోతే బాగుండును అని అనుకున్నాడు.

ఇంకా టి.టి.ఇ. రాలేదు.

పరిచయమైన కొద్ది నిమిషాల్లోనే ఆమె తన పేరు ప్రియాంక అనీ, కాకినాడలో తల్లిదండ్రుల వద్దకు వెళుతోందని చెప్పింది.

ఆమె చాలా ఫ్రీ నేచర్ అని శశాంకకు తొందరగానే అర్థమయింది.

"నేను వైజాగ్ వెళుతున్నానండి, గోదావరికి రాక్ సీటు కూడా దొరకలేదు. సామర్లకోటలో దిగి వేరే ట్రెయిన్ పట్టాలి" అని చెప్పాడు శశాంక.

హైదరాబాద్‌లోని ఓ ప్రముఖ నిర్మాత తదుపరి చిత్రానికి పాటల రచన కోసం వెళుతున్నాడు.

అరకు వేలిలో, మంచి వాతావరణంలో పాటలు రాయాలని అతను బయలుదేరాడు.

ఇదే అతని మొదటి ఛాన్స్.

ఆ సంగతి ప్రియాంకకు చెప్పాడు.

శశాంక కవి కావడం వల్ల ప్రియాంక అందాన్ని కవితల రూపంలో మలచుకుంటున్నాడు.

ఆమె అందం అతనిలో ఎంతో స్పందన

కలిగించింది.

ఆమె పి.జి. చదివిందని తెలుసుకొని "బ్యూటి విత్ బ్రెయిన్" అని అనుకున్నాడు.

"మీ అందం వర్ణించాలంటే పోతనే దిగిరావాలండి, మంచున తడిసిన నంది వర్థనంలా వున్నారు.. యూ ఆర్ టూ బ్యూటిఫుల్" అని కాంప్లిమెంట్ ఇచ్చాడు.

మళ్ళీ అదే నవ్వు... మూడో ప్రపంచ యుద్ధమే వస్తే అది ప్రియాంక పొందు కోసమే రావాలి... అని అనిపించే నవ్వు!

ఆమె ఏమీ మాట్లాడకపోయేసరికి మళ్ళీ అతనే మాట్లాడటం మొదలుపెట్టాడు.

"మిమ్మల్ని భార్యగా పొందిన మీ వారు చాలా అదృష్టవంతులు" అని మధ్యలోనే ఆగిపోయాడు. ఆమె కళ్ళలో క్షణంపాటు ఆవరించిన నిస్తేజం చూసి.

"ప్చ్! ఏం అదృష్టం లెండి! అంతా అడవిగాచిన వెన్నెల

ఆయనకి నా గురించి ఆలోచించే టైమేదీ? కార్డియాలజిస్ట్ అయినా, నా హృదయాన్ని అర్థం చేసుకోలేరు" అని అంది.

బయటనుంచి చలిగాలి రివ్వున తాకు తోంది.

ఏదో చిన్న స్టేషన్ని అప్పుడే విడిచింది రైలు.

తన గుండెల్లో బాధని పంచుకుంటే, భారం తగ్గుతుందని ప్రియాంకకు తెలుసు. అదీ మగవాడైతే రియాక్షన్ ఎలా వుంటుందో అని ఆమె తలపు.

"కాలేజీలో నా చుట్టూ బెల్లం చుట్టూ ఈగల్లా కుర్రాళ్ళు ముసిరేవారు. ఓ అబ్బాయి మటుకు ప్రతిరోజు బాడిగార్డులా వెంటపడే వాడు. ఓ రోజు ధైర్యం చేసి నన్ను లవ్ చేస్తున్నాని చెప్పాడు. అతని సిన్సియారిటీ నచ్చినా, అతని రూపం. బ్యాక్‌గ్రౌండ్ నచ్చలేదు... నో అన్నాను" అంటూ ఆపి శశాంక వంక చూసింది.

తన పైట కొద్దిగా జారడం, అతను ఆశగా చూడడం గమనించింది.

పైట సరిచేసుకుని చిలిపిగా నవ్వింది.

శశాంకకు అర్థమయినా, మనసులో ఏదో బెరుకు.

సిగ్నల్ క్లియర్‌గా వుండడం వల్ల రైలు ఆ చిన్న స్టేషన్నుండి వేగంగా దూసుకు పోయింది.

హారన్ మోత తగ్గగానే మళ్ళీ తనే చెప్పసాగింది.

పెద్ద డాక్టర్, అందగాడని ఆయన్ని చేసుకున్నాను, కానీ తర్వాత తెలిసింది ఆయన అందంతో ఎంతో మంది అమ్మాయిల్ని వల్లో వేసుకున్నారని... ఎప్పుడూ వృత్తి... బయట రుచులు... నిజం చెప్పాలంటే ఆయన పడగ్గదిలో మరీ మెకానికల్, నన్నో యంత్రం లాగే".. అని ఆపింది. తనెప్పుడూ అంతే... ఎమోషనల్ మాటలు జారతాయి అని ప్రియాంక అనుకుంది.

మైగాడ్! ఇంత అందమైన ఆమె... తనతో తన పడక గది అనుభవాలు చెప్తోంది... అంటే అర్థం ఏమిటి? తనని కవ్విస్తోందా!? లేక ఏరు దాటాక తెప్పలా?... మనసులో శశాంకకి ఆలోచనల తుఫాన్ మొదలయ్యింది.

"చూశారా టి.టి. ఇంత వరకూ రాలేదు. అయినా ఇద్దరి సీట్లు కలిపితే ఒక బెర్త్ అవుతుంది. ఇద్దరు సన్నవాళ్లు హాయిగా పడుకోవచ్చు... కానీ నేను మరీ సన్నం కాదు కదా... సో..." ఆపి చిలిపిగా చూసింది.

శశాంకా నవ్వాడు.

మాటల మధ్యలో ఆమెకి పెళ్ళయి మూడేళ్ళవుతోందని, ఇంకా పిల్లలు లేరని తెలిసింది. ఇంతలో టి.టి. వచ్చి ఇద్దరికీ బెర్త్‌లు ఇచ్చాడు.

'గుడ్ నైట్ అండి, మార్నింగ్ కలుద్దాం' అంటూ తన బెర్త్‌వైపు వెళ్ళిపోయాడు శశాంక.

రైలు కుదుపుకీ, లయబద్ధమైన చప్పుడికి చక్కని నిద్రపట్టే అతనికి ఈసారి కునుకు రావడం లేదు.

నోటి దాకా వచ్చింది. పోయిందన్న ఫీలింగ్.

లేచి డోర్ దగ్గరకు నడిచాడు.

గోల్ ఫ్లేక్ కింగ్స్ తీసి వెలిగించాడు.

తను రాయబోయే చిత్రంలోని సన్ని వేశాలు గుర్తుకొచ్చాయి.

ఓ శృంగార పాట కూడా రాయాలి.

ప్రియాంక అందమే అక్షరాలుగా మన సులో పాట మొదలయింది.

మహదేవన్ పాటకు ఎలాంటి ట్యూన్ కడ్తారో?

ప్రియాంక సంగతి తేలటం లేదు... ఎందు కంత ఫ్రీగా వుంది!?... తన స్వభావమే అంతా?? ... మనసులోని ఆలోచ నకు బ్రేక్ పడింది.

ఎదురుగా ప్రియాంక.

ఓరకంట చూసి టాయిలెట్ లోకి వెళ్ళింది.

టాయిలెట్ తలుపు కొద్దిగా తెరిచే వుంది...



అంద...
...్కారు.
బహుశా భర్త



రమ్మని ఆహ్వానిస్తున్నట్టు!...

లోపల ప్రియాంక మొఖం కడుకుంటున్నట్టు వుంది.

ఇక ఆలస్యం చేయలేదు శశాంక.

టాయిలెట్‌లోకి దూరి తలుపేసేసాడు.

కంపార్ట్‌మెంట్‌లో అందరూ నిద్రావస్థలో వున్నారు.

మొదటకొంచెం స్టన్‌అయింది ప్రియాంక.

ఒక్కసారిగా ఆమె జుత్తులోకి చెయ్యి పోనిచ్చి, ముఖం దగ్గరకు లాక్కొని పెదవుల పై సుతారంగా ముద్దుపెట్టుకున్నాడు. ఆమె ప్రతిఘటించలేదు.

తన భర్త మంచం మీద పడేసి, పైనబడి... రఫ్‌గా... ఛీ! అనుకుంది.

శశాంక లతలా అల్లుకుపోయాడు తనని.

చేతుల మీద, కళ్ళ మీద, బుగ్గ మీద ముద్దులు...

క్రింద నడుము భాగంలో నాభి మీద చుంబనం.

ప్రియాంకకు ఒళ్ళు తెలియటంలేదు.

పురుష స్పర్శ ఇంత హాయిగా వుంటుందని అనుకోలేదు.

ప్రియాంక అతన్ని దూరంగా జరిపి. చీర సవరించుకుంది.

"ప్రియాంకా! నిన్ను పొందకపోతే రైలు క్రింద పడి మరణించడం ఉత్తమం" ఆర్తిగా వుంది అతని కంఠం.

"ఓకే! నేనూ నీతో వైజాగ్ వస్తాను... సరేనా"

ఎగిరి గంతేయాలని అనిపించినా శశాంకకు తను మరీ చిన్నపిల్లాడ్ని కాదని గుర్తుకొచ్చి ఆగిపోయాడు. ముందు శశాంక ఆపై ప్రియాంక బయటకు వచ్చారు.

మర్నాటి సాయంత్రానికి ఇద్దరూ వైజాగ్ డాల్ఫిన్ హోటల్లో రూంలో వున్నారు.

శశాంకకి ఇదంతా కలలా వుంది. రైలు పరిచయాల కథలు తెలిసినా, మరీ ఇంత లక్ కల్సొస్తుందని అనుకోలేదు.

"చాలా బడలికగా వుంది. వేడి నీటి స్నానం చేసి వస్తాను..." అంటూ బాత్రూం లోకి వెళ్ళింది.

ఆమె వచ్చేలోగా రెండు పెగ్గులు రాసేశాడు.

తలుపు తీసుకొచ్చిన ఆమెని చూడగానే అతని నరాలు జివ్వుమన్నాయి.

టవల్ మాత్రమే వుంది. ఆమె ఒంటి మీద... ఇంకా తడి ఆరలేదు. అక్కడక్కడా

ప్రియాంక ఊపిరి వేడిగా మారింది... లేచి ఆమెని గాఢంగా కౌగలించుకున్నాడు. అతని చేతులు జాకెట్ హుక్స్ వైపు మళ్ళాయి...

"ప్లీజ్... ఇక్కడొద్దు..."

ప్రియాంక జరీ చీర మెత్తగా తగులుతుంటే శశాంకకి తీయని అనుభూతిగా వుంది.

అతనికి పెళ్ళి కాకపోయినా... ఆడది కొత్త కాదు!

ఒకోసారి ఫ్రీగా... ఒకోసారి క్యాష్ అండ్ క్యారీ!...

సున్నితంగా డీల్ చేస్తే ఆడవాళ్లు ఎంత ఎంజాయ్ చేస్తారో అనుభవం మీద అతనికి తెలుసు.

ప్రియాంక ఊపిరి వేడిగా మారింది.

లేచి, ఆమెని గాఢంగా కౌగిలించుకున్నాడు. అతని చేతులు జాకెట్ హుక్స్ వైపు మళ్లాయి.

"ప్లీజ్, ఇక్కడొద్దు..."

"ఫర్వాలేదు... నిల్చుని కూడా!?"

"నో... ఎవరైనా వస్తే బాగుండదు"

నీటి బిందువులు తమ అదృష్టానికి మురిసిపోతున్నాయి. గ్రీకు శిల్పంలా... రవి వర్మ చిత్రంలా.. వేటూరి గీతికలా... ఇళయరాజా సంగీతంలా... కమ్మగా... తీయగా... మత్తుగా వుంది ప్రియాంక....

"డ్రెస్ వేసుకుని వస్తాను" అంటూ సూటుకేసులోంచి నల్లటి బ్రా, ప్యాంటీ, చీరా జాకెట్టూ తీసుకుంది.

"డ్రెస్ వేసుకోడానికి బాత్రూం కెళ్ళాలా? మరీ అంత సిగ్గా!" అన్నాడు శశాంక.

అతని మాటలు అతనికే ఆశ్చర్యంగా వున్నాయి... అంత తెగింపు ఎలా వచ్చిందా అని.

'చిన్న పిల్లలు అలాంటివి చూడకూడదు' అంటూ కొంటెగా చూసింది.

టవల్ విప్పేసిన ఆమె నగ్న శరీరం.

శశాంక వంట్లో అగ్ని పర్వతాన్ని బద్దలు కొట్టింది. బ్రా చూడగానే కోర్కెల కోబ్రా పడగెత్తింది.

చీర కట్టుకుంటూ అంది "మరీ అంత ఆకలిగా చూడకు!

ముందు ఏదైనా సినిమాకెళ్ళి కాస్త రిలాక్స్ అవ్వాలి..."

ఇద్దరూ సినిమా చూస్తున్నారు.

హాలంతా చీకటి... ఇద్దరూ ఒకరికి దగ్గరగా మరొకరు.

ఆమె చేతిపై మెల్లిగా తన చేతిని వేశాడు. మెల్లిగా ఆమె నడుముపైకి... ఆ... పై...

"ఏయ్ నాటీ! చీర చెదిరితే హాల్లో కట్టుకోవడం కష్టం" అంది గుసగుసగా.

సినిమా వదిలాక, హోటల్ లో భోంచేసి రూంకి చేరారు.

శశాంకకు ఇక ఆగడం వాతకావడం లేదు. ప్రియాంకకి కొత్త అనుభవం బాగుంది. తన జీవితంలో ఏమి కోల్పోయిందో ఆమెకు అర్థమయింది.

రూంలోకి చేరగానే, గడియపెట్టేసి, అమాంతం ఆమెని బెడ్ పైకి లాక్కున్నాడు శశాంక. ఇక అడ్డు చెప్పలేక పోయింది తను.

మనిషి డ్రైవింగ్ ని బట్టి అతని స్వభావం అంచనా వేయొచ్చంటే, ప్రియాంక భర్తకు ఫాస్ట్ నెస్ అంటే ప్రాణం. అతని డ్రైవింగ్ అంటే కూర్చున్న వారికి గుండె దడ... అదే శశాంకకు మీడియం స్పీడ్ ఇష్టం... ఏ పనైనా హాయిగా చేయాలంటాడు... ఇద్దరికీ వున్న తేడాని ప్రియాంక తేలిగ్గా అర్థం చేసుకుంది.

మెత్తని పరుపు... డిమ్ లైట్ బ్లూ కలర్ ది. ఇద్దరి విలిపి చేష్టలను చూస్తున్న అద్దం... వాతావరణం హాయిగా వుంది.

ప్రియాంక అసలు మూడ్ లోకి వచ్చేసింది ఆమె బట్టలన్నీ ఒక్కోటి విప్పేసాడు.

నిజమే శృంగారంలో బట్టలు కూడా బరువే!

ఇద్దరూ నాగుల్లా పెనవేసుకున్నారు. ఎన్ని చోట్ల ముద్దుపెట్టుకోవచ్చో ప్రియాంకకు తొలిసారి తెలిసింది.

అతను ఆమె ఆనందానికే ఎక్కువ ప్రిఫరెన్స్ ఇస్తున్నాడన్న భావన... ఆమెకి గర్వంగా... హాయిగా వుంది.

ఇన్నాళ్లు తన భర్త తనని పట్టించుకోలేదు. కానీ ఈ వ్యక్తి తనని జయించటం... ప్రపంచాన్ని జయించినంత ఆనందం పొందుతున్నాడు...

ఆ ఫీలింగ్ ఆమెలో శీలం... గీలం వంటి పదాలను దూరం చేశాయి.

బంగారు పంజరం నుంచి బయటపడిన చిలుకలా ఆమె... ఒకరి ఊపిరి మరొకరికి వెచ్చగా...

పట్టలేని తమకంతో అతన్ని పెనవేసుకు పోయింది. ఆమె ఒంటిలోని నరాల తీగలని తన కొనగోలు మీటుతున్నాడు.

నదులన్నీ సంద్రంలోనే కలుస్తాయి... చివరకు...!

### రవీనా పట్టుదల



ఇప్పుడు ఎంతో స్మార్ట్ గా వార్మింగ్ గా కనిపిస్తున్న రవీనా టాండన్ అయిదేళ్ళ క్రితం వరకు విపరీతమైన లావు వుండేదంటే ఆశ్చర్యంగా లేదూ కాని, ఇది పచ్చినిజం. ఫ్రెండ్స్, క్లాస్ మేట్స్ అందరూ ఆమెను చాలా హేళన చేసేవారు. ఒకసారి తన బర్త్ డే నాడు కొత్త డ్రస్సుని వేసుకు వెళ్ళిన రవీనాని అందరూ జోకులేస్తూ ఏడిపించేసరికి, అప్పట్నించీ స్లిమ్ గా తయారవడం కోసం ప్రయత్నాలు మొదలు పెట్టింది. 'ఇప్పుడు వాళ్ళందర్నీ చూసి నవ్వే టైము నాకు వచ్చింది' అంటోందామె. కంగ్రాట్స్ టూ రవీనా.

ఒకరిలో ఒకరు లీనమై... అనంత శృంగార రసవాహినులై తన ఎదపై తలవాల్చిన శశాంక జుత్తులోకి చేతులు పోనిచ్చి ప్రేమగా నుదురుపై చుంబించింది.

"ఈ సారి సెక్స్ మార్పిడి చేయించు కుందామా?" అన్నాడు

"అంటే!"

"ఏముందీ! నేను ఆడదానిలా క్రింద... నీవు..." నవ్వుతున్నాడు.

ఆమెకి అర్థమై "యూ... సిల్లీ! నీకు పెళ్ళి కాలేదంటే నమ్మబుద్ధిగా లేదోయ్.. యూ ఆర్ సో ఎక్స్ పర్ట్..." అంది.

ఇద్దరూ ఆ రాత్రంతా మన్మధ సామ్రాజ్యంలో విహరించారు.

రెండ్రోజుల తర్వాత వైజాగ్ స్టేషన్ లో రైలు కోసం ఎదురుచూస్తున్నారు ఇద్దరూ.

"శశాంకా! వీలైతే కాకినాడ రా, హైదరాబాద్ లో మటుకు తప్పకుండా రావాలి, నా అడ్రస్ జాగర్త... నీవు మూడేళ్ళ క్రితం కలిసుంటే ఎంత బాగుండేదీ.. ప్చ్!" అని అతని చేయి పట్టుకొని నొక్కింది.

శశాంక వేసుకున్న డ్రెస్ ప్రియాంక గిఫ్ట్ గా ఇచ్చిందే.

అతనూ ఆమెకి జీన్స్ ప్యాంట్, టీ-షర్ట్ కొనిచ్చాడు.

'ఇప్పుడెందుకండి' అని ఆమె ప్రశ్నిస్తే 'ఎస్ మఫ్టీ కాలేజీ గర్ల్ గా నిన్ను మారుస్తాను ఈసారి కలిసినప్పుడు' అని అతననడం గుర్తుకొచ్చి ఆమె ముఖం మరింత ఎర్ర బారింది. రైలు వచ్చాక, బోగీలోకి ఎక్కిన ప్రియాంక మరింత అందంగా కనపడింది అతనికి.

రైలు కదిలాక, అది కనుమరుగయ్యేదాకా చేతులు ఊపుతూనే వున్నాడు.

తను గొప్ప అందగాడు కాదనీ, మంచి జాబ్ కూడా లేదనీ మూడేళ్ళు వెంట తిరిగిన మాలతి నో అని, బ్యాంక్ ఆఫీసర్ని చేసుకుంది. ఆమె పరిస్థితీ ఇంతేనా? అని అనుకున్నాడు శశాంక.

"కావచ్చు.. కాకపోవచ్చు..." అతని అంతరంగం చెప్పింది.

ఆడవారికి పొగడ్త ఇష్టం. అందమైన వారికి మరీ... అలాంటిది అందమైన ఆడది టైమెక్కడిదీ? అతనికి తన గురించే టైము సరిపోదు... అలాంటిది భార్య ఇష్టాలు గ్రహించే వారు ఎంత మంది వుంటారు? ఆడదంటే రాత్రి మాత్రమే వేసుకునే ఓ మామూలు లుంగీ అనుకునే ప్రబుద్ధులను ఏమనాలి?

నాలుగువేలు జీతం గల బ్యాంక్ ఆఫీసర్ని చేసుకుని త్వరలో రోజుకోపాట రాసి, పాటకు రెండు వేలు సంపాదించబోయే శశాంకను దూరం చేసుకున్న మాలతీ...

తన తప్పు తెలుసుకొని స్త్రీకి కొత్త అర్థం చెప్పిన శశాంకతో గడిపిన క్షణాలకు ఏ మాత్రం గిల్టీ ఫీలవ్వని ప్రియాంక...

ఎవరిది కరెక్ట్?...

ప్రియాంకను తలచుకుంటూ మూడో పాట రాసేందుకు సిద్ధమయ్యాడు శశాంక్.

గదిలో పోస్టర్ బాగుందనిపించింది శశాంకకి.

"మేక్ లవ్ నాట్ వార్..."